https://teluguislam.net



# ఇస్లాం ధర్మం పరిపూర్ణమైనది

అల్లాహ్‌కు మాత్రమే సర్వ స్తోత్రములు చెందును. ఆయనే సర్వలోకాలకు ప్రభువు, ప్రతిఫల దినానికి అధిపతి, ఆయన ఎంతో పరిశుద్ధుడు పవిత్రుడు. అల్లాహ్ శాంతి మరియు కృపా కటాక్షాలు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పై, ఆయన కుటుంబీకులపై మరియు అనుచరులపై, పుణ్యాత్ములైన సత్య మూర్తులపై కురియుగాక!.

అల్లాహ్ మాత్రమే ఆరాధ్యుడు, ఆయన ఒక్కడే, ఆయనకు సాటి ఎవ్వరు లేరు. మరియు ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ దాసుడు మరియు ఆయన చిట్టచివరి ప్రవక్త. అల్లాహ్ ఆయనకు సన్మార్గాన్ని ప్రసాదించి, సత్యధర్మాన్ని అనుగ్రహించాడు. కాబట్టి ఆయన అల్లాహ్ సందేశాలను ప్రజలకు అందజేసారు, తన కర్తవ్యాన్ని పూర్తి చేసారు, తన సర్వ శక్తులను ధారపోసి, సర్వప్రయత్నాలు చేసి, సర్వమానవాళికి ధర్మాన్ని గురించి ఉపదేశించారు.

ఇలా ఇస్లాం ధర్మాన్ని సంపూర్ణంగా అందజేసిన తరువాత ఆయనకు మరణం ప్రాప్తమయ్యింది. కనుక అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ ٱلْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِي وَرَضِيتُ لَكُمُ ٱلْإِسْلَٰمَ دِينًاۚ ﴾ المائدة: ٣

**‘‘ఈ నాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేసాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తి చేసాను. మీ కొరకు ఇస్లాంను మీ ధర్మంగా అంగీకరించాను’’**

(అల్‌మాయిదా:3).

https://teluguislam.net



ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) తమ జాతి ప్రజలకు ధర్మపరంగా చేయవలసిన ప్రతి విషయం గురించి తెలియజేసారు. కనుక ఆయన (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు:

**عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ، رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: إِنَّهُ لَـيْس شَيْءٌ يُقَرِّبُكُمْ مِنَ النَّارِ وَيُبَاعِدُكُمْ عَنِ الْجَنَّةِ إِلاَّ وَقَدْ نَهَيْتُكُمْ عَنْهُ، وَإِنَّهُ لَيْسَ مِنْ شَيْءٍ يُدْنِيْكُمْ مِنَ الْجَنَّةِ وَيُبَاعِدُكُمْ مِنَ النَّارِ إِلاَّ وَقَدْ أَمَرْتُكُمْ بِهِ،....(السلسلة الصحيحة:2866)**

‘‘నిశ్చయంగా స్వర్గానికి దగ్గర చేర్చే, నరకానికి దూరం చేసే ఏ ఒక్క విషయాన్ని వదలకుండా, వాటన్నిటి గురించి నేను మీకు తెలియజేసాను. మరియు నరకానికి దగ్గర చేర్చే, స్వర్గానికి దూరం చేసే ఏ ఒక్క విషయాన్ని వదలకుండా, వాటన్నిటి గురించి నేను మీకు హెచ్చరించాను’’....

(సిల్‌సిలతుస్ సహీహా లిల్ అల్బానీ: 2866)

మరొక హదీసులో ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా తెలియజేశారు:

**عَن العِرْبَاضُ ابْنِ سَارِيَةَ يَقُوْلُ قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: لَقَدْ تَرَكْتُكُمْ عَلَى مِثْـلِ الْبَيْضَاءِ لَيْلُهَا كَنَهَارِهَا لاَ يَزِيْغُ بَعْدِيْ عَنْهَا إِلاَّ هَالِكٌ. (ظلال الجنة20/1**

**‘‘నేను మీకు ఒక తేటతెల్లనైన (స్పష్టమైన) మార్గంపై వదలిపోతున్నాను, దాని రాత్రి (చీకటి) కూడా ఉదయంలా ప్రకాశిస్తూ ఉంటుంది. నా తరువాత నా మార్గాన్ని తప్పిపోయే వ్యక్తి నాశనమవుతాడు.’’**

(జిలాలుల్ జన్నాహ్:1/20,ఇబ్ను మాజా:5, సహీహుల్ జామే:9)

హ్రజత్ సల్మాన్ ఫార్సి(రదియల్లాహు అన్హు) గారిని ఒక ముష్రిక్ (బహుదైవారాధకుడు) కాలకృత్యాలు తీర్చుకునే పద్ధతి సహితం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు మీకు నేర్పారా? అని ఎద్దేవ చేశాడు. దానికి హ్రజత్ సల్మాన్ (రదియల్లాహు అన్హు) గారు **‘అవును’**

https://teluguislam.net



**‘‘మేము మల మూత్ర విసర్జన సమయాల్లో ఖిబ్లా వైపునకు అభి ముఖమై ఉండటాన్ని లేదా కుడిచేత్తో కడుక్కోవటాన్ని లేదా మూడుకన్నా తక్కువ పెడ్డలతో ఇస్తింజా(పరిశుభ్రత) చేయటాన్ని లేదా (ఎండిన)పేడతో, లద్దెతో, ఎముకతో ఇస్తింజా చేయటాన్ని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వారించారు.’’** అని సగత్వంగా సమాధానమిచ్చారు. (ముస్లిం:385)

ఇంకా హజ్రత్ అబూ జర్ర్ (రదియల్లాహు అన్హు) ఇలా తెలియజేశారు:

**‘‘ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారు ఆకాశంలో ఎగిరే పక్షులు రెక్కలను చాపుతూ అవి తమ రెక్కల్ని ముడుచుకుంటూ ఎలా ఎగురుతున్నాయో! వాటి జ్ఞానాన్ని సహితం మాకు తెలియజేసారు.**

(అహ్మద్:5/153,162, జామివుల్ వులూమ్ వల్హకమ్)

ఖుర్ఆన్ గ్రంథం ద్వారా అల్లాహ్ ప్రతి విషయాన్ని స్పష్టంగా తెలియజేశాడు. ధర్మానికి చెందిన ప్రతి విషయం గురించి అంటే; ఏకదైవ విశ్వాసము గురించి, ఏకదైవారాధన గురించి మరియు అన్ని విధములైన ఆరాధనల గురించి తెలియజేశాడు. చివరికి సభ సమావేశాలలో కూర్చోవలసిన విధానాలను మరియు ఇతరుల వద్దకు పోయి అనుమతి కోరే విధానాలను సహితం నేర్పాడు. ఖుర్ఆన్లో ఇలా ఉంది:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا قِيلَ لَكُمۡ تَفَسَّحُواْ فِي ٱلۡمَجَٰلِسِ فَٱفۡسَحُواْ يَفۡسَحِ ٱللَّهُ لَكُمۡۖ ﴾ المجادلة: ١١

**‘‘ఓ విశ్వాసులారా! సమావేశాలలో (వచ్చేవారికి) చోటు కల్పించమని మీతో అన్నప్పుడు, మీరు జరిగి చోటు కల్పిస్తే, అల్లాహ్ మీకు విశాలమైన చోటును ప్రసాదిస్తాడు.’’** (సూరతుల్ ముజాదిలహ్:11).

https://teluguislam.net



మరియు ఇండ్లలోనికి పోయే విధానం గురించి అల్లాహ్ ఇలా తెలియజేసాడు:

﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ لَا تَدۡخُلُواْ بُيُوتًا غَيۡرَ بُيُوتِكُمۡ حَتَّىٰ تَسۡتَأۡنِسُواْ وَتُسَلِّمُواْ عَلَىٰٓ أَهۡلِهَاۚ ذَٰلِكُمۡ خَيۡرٞ لَّكُمۡ لَعَلَّكُمۡ تَذَكَّرُونَ ٢٧ فَإِن لَّمۡ تَجِدُواْ فِيهَآ أَحَدٗا فَلَا تَدۡخُلُوهَا حَتَّىٰ يُؤۡذَنَ لَكُمۡۖ وَإِن قِيلَ لَكُمُ ٱرۡجِعُواْ فَٱرۡجِعُواْۖ هُوَ أَزۡكَىٰ لَكُمۡۚ وَٱللَّهُ بِمَا تَعۡمَلُونَ عَلِيمٞ ٢٨ ﴾ النور: ٢٧ - ٢٨

**''ఓ విశ్వాసులారా! మీ ఇండ్లు తప్ప, ఇతరుల ఇండ్లలోనికి వారి అనుమతి లేకుండా మరియు ఆ ఇంటివారికి సలామ్ చేయకుండా ప్రవేశించకండి. ఈ పద్ధతి మీకు అతి ఉత్తమమైనది. మీరు ఈ హితోపదేశం జ్ఞాపకం ఉంచుకుంటారని ఆశింపబడుతోంది. మరియు ఒకవేళ మీకు దానిలో (ఆ ఇంటిలో ఎవ్వరూ కనబడకపోయినా), మీకు అనుమతి ఇవ్వబడేవరకు అందులోకి ప్రవేశించకండి. మరియు (అనుమతి ఇవ్వక), మీతో తిరిగి పొమ్మని (ఆ ఇంటివారు) అంటే! తిరిగి వెళ్ళిపోండి, ఇదే మీ కొరకు శ్రేష్ఠమైన పద్ధతి. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు''**

(24,సూరతున్ నూర్:27-28)

ఇలా దుస్తులు ధరించే, నడిచే, తినే, త్రాగే పద్ధతులను సహితం మనకు అల్లాహ్ నేర్పినాడు. అలాగే ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి విధేయతను పాటించువారు అల్లాహ్ విధేయతను పాటించినట్లుగా పేర్కొన్నాడు. ఇలా అన్నాడు:

﴿ مَّن يُطِعِ ٱلرَّسُولَ فَقَدۡ أَطَاعَ ٱللَّهَۖ وَمَن تَوَلَّىٰ فَمَآ أَرۡسَلۡنَٰكَ عَلَيۡهِمۡ حَفِيظٗا ﴾ النساء: ٨٠

**''ఎవరు ప్రవక్తకు విధేయత చూపుతారో, వాస్తవంగా వారు అల్లాహ్‌కు విధేయత చూపినట్లే''** (సూరతున్ నిసా:80)

https://teluguislam.net



ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అంతిమ హజ్ యాత్రలో చివరి ప్రసంగంలో ఇలా సెలవిచ్చారు:

**‘‘ఓ ప్రజలారా! నా తరువాత వేరే ప్రవక్త (రసూల్) లేక వేరే సందేశహరుడు (నబీ) రాడు. మరియు ఏ క్రొత్త ధర్మము రాదు. కనుక జ్ఞానవంతులై మెలగండి.**

**ఓ ప్రజలారా! ఇంకా నేను మీకు తెలియజేస్తున్న ఈ మాటలను మంచిగా అర్థం చేసుకోవలెను: ‘‘నేను నా వెనుక రెండు విషయాలను వదలి వెళ్ళుతున్నాను, ఒకటి దివ్యఖుర్ఆన్, రెండవది నా నిదర్శనం (సున్నత్). మరియు మీరు ఈ రెండిటినీ గనుక అనుసరిస్తే, ఎట్టి పరిస్థితులలోను మార్గభ్రష్టులు కాలేరు.’’** (హాకిమ్)